క్లుప్తంగా

భక్తిశ్రద్ధలతో అగ్నిగుండాలు



అగ్నిగుండంలో నడుస్తున్న భక్తులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా గురువారం ఉదయం అగ్నిగుండాల మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అర్చకులు రామలింగం, లక్ష్మణమూర్తి, హరిబాబు శర్మలు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

ఎమ్మెల్యే, కలెక్టర్ ప్రత్యేక పూజలు..

బ్రహ్మోత్సవాల్లో ఎమ్మెల్యే మందుల సామేల్, కలెక్టర్ హనుమంతరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, మార్కెట్ చైర్‌పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, పీఏసీఎస్ చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుర్రం కవితాలక్ష్మినర్సింహ్మారెడ్డి, నాయకులు రాచకొండ బాలరాజు గౌడ్, గుర్రం లక్ష్మినర్సింహారెడ్డి, అన్నెపు పద్మ, ముద్దం జయశ్రీ, విజయ భాస్కర్‌రెడ్డి, బయ్యని రాజు, కోమటి జనార్దన్, కోమటి మత్స్యగిరి, బుర్ర యాదయ్య, బుర్ర సంతు, అంజయ్య పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్ : ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు డిమాండ్ చేశారు. గురువారం సీపీఐ భువనగిరి పట్టణ కమిటీ సమావేశం చింతల మల్లేష్ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశంలో ఆయ న పాల్గొని మాట్లాడారు. పట్టణంలో అర్హులైన నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యు డు ఏశాల అశోక్, పుట్ట రమేష్, దాసరి లక్ష్మ య్య, వస్తువుల అభిలాష్, పెంటయ్య, సత్త య్య, వెంకటరెడ్డి, స్వామి, శంకర్ పాల్గొన్నారు.

శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

వలిగొండ : మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకుకు గూడూరు నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు కొప్పుల యాదిరెడ్డి, బోళ్ల సుదర్శన్, మంద నర్సింహా, లోడే లింగస్వామి, మచ్చగిరి, తానీషా, బచ్చు శ్రీనివాస్, సంతోష్, వెంకటేశం, నాగరాజు, రాంచంద్రమ్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

చౌటుప్పల్ : జిల్లాలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్సీగా ఎన్నికైన నెల్లికంటి సత్యం అన్నారు. గురువారం పట్టణ కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమావేశం నిర్వహించి మాట్లాడారు. పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయించడమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈ సందర్భంగా ఆయనను పలువురు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీఎస్‌ఎం రాష్ట్ర కార్యదర్శి పల్లె నర్సింహ్మా, సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రామలింగం, రెహమాన్, వెంకటేశం, సుధాకర్, నర్సింహా, రాములు, అంజయ్య, భిక్షపతి, యాదయ్య, పాపయ్య, కృష్ణ, కౌసల్య పాల్గొన్నారు.

ఒకే దేశం- ఒకే ఎన్నికకు మద్దతు తెలపాలి

ఆత్మకూరు(ఎం): ఒకే దేశం- ఒకే ఎన్నికకు ప్రతి ఒక్కరూ మద్దతు తెలపాలని బీజేపీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మా ధురి అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొనిమాట్లాడారు. దేశంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నాడన్నారు. బీజేపీ మండల కన్వీనర్ అంబోజు ఆంజనేయులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, జిల్లా నాయకులు బొబ్బల ఇంద్రారెడ్డి, నాయకులు బండారు సత్యనారాయణ, దయ్యాల కుమారస్వామి, సైరెడ్డి చంద్రారెడ్డి, పైళ్ల ప్రశాంత్, సూదగాని శ్రీహరి, గుర్రం చైతన్య, పొడుగు వెంకటేష్, రాంబాబు, స్వామి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఒత్తిడికి గురికావొద్దు



రావి ప్రతిభారెడ్డికి మెమొంటో అందజేస్తున్న ఉపాధ్యాయులు

భువనగిరి: పరీక్ష రాసేటప్పుడు విద్యార్థులు ఒత్తిడి గురికావొద్దని పద్మవిభూషణ్ అవార్డు గ్రహీత రావి నారాయణరెడ్డి మనవరాలు రావి ప్రతిభారెడ్డి అన్నారు. మండలంలోని బొల్లేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెను సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ట్యాంక్‌బండ్ పనులు ప్రారంభమయ్యేనా

- పెద్ద చెరువును మినీట్యాంక్ బండ్‌గా మార్చేందుకు నిధులు మంజూరు
- 18నెలల క్రితమే నిర్మాణ పనులకు శంకుస్థాపన
- నేటికీ ప్రారంభం కానీ పనులు

బీబీనగర్: హైదరాబాద్‌కు కూతవేటు దూరంలో..ఎయిమ్స్ వైద్య కళాశాల సమీపంలో జాతీయ రహదారి పక్కనే గల బీబీనగర్ పెద్ద చెరువు మినీ ట్యాంక్ బండ్‌గా మారుతుందనుకున్న స్థానిక ప్రజల కోరిక తీరని కలగానే మిగిలిపోయింది. చెరువుల పరిరక్షణతో పాటు ఆహ్లాదాన్ని పంచే విధంగా చెరువులను మినీ ట్యాంకుబండ్‌గా తీర్చిదిద్దాలని గత ప్రభుత్వం భావించింది. ఇందులో భాగంగా మండలంలోని పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు ఎంపిక చేసి హెచ్‌ఎండీఏ నుంచి రూ. 4కోట్ల నిధులను మంజూరు చేసింది. దీంతో 2023 ఆగస్టు 20న అప్పటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి ట్యాంక్ బండ్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి పద్దెనిమిది నెలలు గడుస్తున్నా నేటికీ నిర్మాణ పనులు ముందుకు సాగడం లేదు. పనులకు సంబంధించిన అగ్రిమెంట్ ప్రక్రియలు పూర్తి కాకపోవడం.. ఇంతలో ప్రభుత్వం మారడంతో నిర్మాణ పనుల్లో జాప్యం జరుగుతోందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.



బీబీనగర్ పెద్ద చెరువు కట్ట

పారిశ్రామికంగా వాణిజ్య, వ్యాపార పరంగా దూసుకుపోతూ రియల్ ఎస్టేట్ వ్యాపారానికి కేంద్ర బిందువుగా మారిన బీబీనగర్ మండల కేంద్రంలో ఆహ్లాదరమైన వాతావరణాన్ని గడిపేలా వాకింగ్ ట్రాక్‌లు, పార్కులు లేవు. అన్ని విధాలుగా అనువుగా ఉన్న బీబీనగర్ చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా అభివృద్ధి చేస్తే ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

చెరువును సందర్శించిన ఎమ్మెల్యే

అయితే స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి మినీ ట్యాంక్ బండ్ నిర్మాణ పనులపై రెండు సార్లు సంబంధిత అధికారులతో కలిసి పెద్ద చెరువును సందర్శించారు. చెరువును సందర్శించి నెలలు గడుస్తున్న పనుల్లో ఎలాంటి కదలికలు రాకపోవడంతో బీబీనగర్ చెరువు సుందరీకరణ పనులకు నోచుకుంటుందా లేదా అనే సందేహాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి.



చెరువు కట్టపై ఏర్పాటు చేసిన ట్యాంక్‌బండ్ ప్లానింగ్ ఫ్లెక్సీలు

పనులు ప్రారంభించాలి

> “ గత ప్రభుత్వం పెద్ద చెరువును మినీ ట్యాంక్ బండ్‌గా మార్చేందుకు నిధులు మంజూరు చేసింది. అప్పటి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి ఏడాది దాటినా మినీ ట్యాంక్‌బండ్ నిర్మాణ పనుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తోంది. ఎమ్మెల్యే చొరవ తీసుకుని ట్యాంక్‌బండ్ పనులు ప్రారంభమయ్యేలా చూడాలని కోరుతున్నాం.
>
> – మల్లగారి శ్రీనివాస్, ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకుడు, బీబీనగర్

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



కల్యాణలక్ష్మి చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే

వలిగొండ : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. మండలానికి చెందిన పలువురికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను గురువారం మండలకేంద్రంలోని రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో ఆయన పంపిణీ చేశారు. అర్హులందరికీ త్వరలో ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు అందజేస్తామన్నారు. అనంతరం మండలంలోని మాందాపురంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో కొనసాగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో ఆయన పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు కొమ్మార రెడ్డి నరేష్ రెడ్డి, భీమా నాయక్, వాకిటి అనంతరెడ్డి, పాశం సత్తిరెడ్డి, నూతి రమేష్, బోళ్ల శ్రీనివాస్, బెలిద నాగేశ్వర్, సోలిపురం సాగర్ రెడ్డి, గరిసె రవి, పలుసం సతీష్, బత్తిని సహదేవ, సత్తిరెడ్డి, కిష్టయ్య పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక రంజాన్



ఇఫ్తార్ విందులో కలెక్టర్ హనుమంతరావు, అదనపు కలెక్టర్ వీరారెడ్డి

భువనగిరిటౌన్ : రంజాన్ మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ హనుమంతరావు పేర్కొన్నారు. రంజాన్ మాసం సందర్భంగా గురువారం రాత్రి భువనగిరిలో టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో అదనపు కలెక్టర్ వీరారెడ్డితో కలిసి పాల్గొన్నారు. ముస్లిం ఉద్యోగులకు ఖర్జురాలు తినిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. టీఎన్‌జీఓ ఆధ్వర్యంలో రంజాన్ మాసంలో ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఉద్యోగ జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్‌రెడ్డి, టీజీఓ జిల్లా అధ్యక్షుడు సీహెచ్ జగన్‌మోహన్‌ప్రసాద్, కార్యదర్శి ఖదీర్, ఉద్యోగ సంఘాల నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, ముస్లిం మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పేదల ఆత్మగౌరవం పెంచడమే లక్ష్యం

- ఎమ్మెల్యే మందుల సామేలు

మోత్కూరు : ఇందిరమ్మ ఇళ్లు పేదల ఆత్మగౌరవాన్ని పెంచుతాయని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మోత్కూరు మండలంలోని పాటిమట్ల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు కలెక్టర్ హనుమంతరావుతో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడారు. గ్రామానికి 46 ఇళ్లు మంజూరయ్యాయని ప్రభుత్వ నిధులతో పాటు సొంత డబ్బులు కలుపుకుని లబ్ధిదారులు తమ ఇళ్లను చక్కగా నిర్మించుకోవాలని కోరారు. ఉగాది నుంచి భూభారతి చట్టాన్ని ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కలెక్టర్ హనుమంతరావు మాట్లాడుతూ గ్యాస్ సబ్సిడీ కోసం ఆధార్‌కు ఈ కేవైసీ అనుసంధానం చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమలవెంకటేశ్వర్లు, మండల ప్రత్యేక అధికారి పి.యాదయ్య, ఎంపీడీఓ బాలాజీ, తహసీల్దార్ డి.రాంప్రసాద్, హౌసింగ్ పీడీ విజయ్‌సింగ్, గ్రామ ప్రత్యేక అధికారి, ఏఓ వర్ధేమాన్ కీర్తి, ఎంపీఓ పైళ్ల జనార్దన్ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అనూష, ఏపీఓ కరుణాకర్, ఏపీఎం వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శి రమేష్, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు, గుండా రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



మోత్కూరు : ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే, కలెక్టర్

అడ్డగూడూరు : పేదల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. గురువారం మండల పరిధిలోని మానాయికుంట గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నిమ్మగోటి జోజి, మోత్కూర్ మార్కెట్ చైర్మన్ నూనెముంతల విమల, వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి , కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు దేశబోయిన వీరయ్య, సింగిల్ విండో చైర్మన్ కొప్పుల నిరంజన్ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్లు బాలెంల విద్యాసాగర్, నాయకులు తరాల శ్రీశైలం, మేడబోయిన శ్రీను, కడారి శ్రీను , బాలెంల సైదులు, లింగయ్య, మల్లయ్య లింగముల్లు వినోద , బొమ్మగాని అంజమ్మ, దుర్గ, ఎంపీడీఓ శంకరయ్య, డిప్యూటీ తహసీల్దార్ సత్యానారాయణ, ఎంపీఓ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

భూదాన్‌పోచంపల్లి : బీసీ రిజర్వేషన్ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు మక్తాల రమేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ అధ్యక్షులు పాక మల్లేశ్, భారత లవకుమార్, డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి, కళ్లెం రాఘవరెడ్డి, మర్రి నర్సింహారెడ్డి, రమేశ్‌గౌడ్, కొట్టం కరుణాకర్‌రెడ్డి, రమేశ్, తోట శ్రీనివాస్, ప్రభా కర్, అంజయ్య, మల్లారెడ్డి, పక్కీరు నర్సిరెడ్డి, ఈ దయ్య, సంతోష్‌యాదవ్, శంకర్‌యాదవ్, మేకల సంజీవరెడ్డి పాల్గొన్నారు.

బీబీనగర్: మండల కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి చిత్ర పటాలకు గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో గోళి పింగళ్‌రెడ్డి, రామాంజనేయులుగౌడ్, శ్యామ్‌గౌడ్, సత్తిరెడ్డి, నరేంధర్‌రెడ్డి, పెంటయ్య పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): అసెంబ్లీలో బీసీకు రిజర్వేషన్ బిల్లును ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.



బీబీనగర్ : సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి, ఉప్పలయ్య గౌడ్, దొంతరబోయిన నవ్య, ఎద్దు వెంకటేశ్వరు పాల్గొన్నారు.

మోత్కూరు : బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణ బిల్లులు అసెంబ్లీలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ పలువరు నాయకులు గురువారం మున్సిపల్ కేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, ఎంపీ చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమలావెంకటేశ్వర్లు, నాయకులు అవిశెట్టి అవిలుమల్లు, సింగిల్‌విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు, మహిళా కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షుడు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, కనకయ్య, బుషిపాక రమేష్ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : అసెంబ్లీలో బీసీ రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం హర్షనీయమని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కొత్త నరసింహస్వామి అన్నారు. గురువారం బీసీ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహం వద్ద సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పేరపు రాములు, సాబన్‌కార్ వెంకటేష్, యాదగిరి, అశోక చారి, దేవరకొండ నరసింహ చారి, ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఎస్సీ వర్గీకరణ బిల్లును అసెంబ్లీలో ఆమోదించడంపై హర్షం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యేలచిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, ఊదరి నర్సింహ, శ్రీనివాస్, నర్సింహ, యాదయ్య, శ్రీనాథ్, ఊదరి వెంకటేష్, నర్సింహ, వెంకటేష్ పాల్గొన్నారు. చలమల్ల కృష్ణారెడ్డి యువసేన ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో రాంబాబు, వసీమ్, సాయి, నరేష్, వర్ధన్, ముజాఫర్ పాల్గొన్నారు.

తిరందాసు గోపి ఆశయసాధనకు కృషి చేయాలి

భువనగిరిటౌన్ : తిరందాసు గోపి ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు చెరుపల్లి సీతారాములు, పార్టీ జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ అన్నారు. గురువారం స్థానిక సుందరయ్య భవనంలో తిరందాసు గోపి వర్ధంతి సభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడి తప్పా రాష్ట్ర ప్రజలకు మేలు చేసే బడ్జెట్ కాదని విమర్శించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు భూపాల్, కొండమడుగు నర్సింహ, బట్టుపల్లి అనురాధ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మా టూరి బాలరాజు, కల్లూరి మల్లేశం,దాసరి పాండు, జెల్లెల పెంటయ్య, బూరుగు కృష్ణారెడ్డి, గుంటోజు శ్రీనివాసాచారి, నరేందర్ , గద్దె నర్సింహ, సిర్పంగి స్వామి, నరసింహ, యాదగిరి, ఎండీ పాష, గుండు వెంకటనర్సు పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంలో గురువారం సీఐటీయూ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరందాసు గోపి వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో తుర్కపల్లి సురేందర్, మల్లేశం, నరసింహ, ఎల్లమ య్య, బీరప్ప, స్వా మి, లింగస్వామి, వెంకటేష్, సత్తయ్య, పుష్ప పాల్గొన్నారు.



భువనగిరి టౌన్ : తిరందాసు గోపి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

చౌటుప్పల్ రూరల్ : మండలం జై కేసారం గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో తీరందాసు గోపి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన స్మారక స్థూపానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బూరుగు కృష్ణారెడ్డి, మండల కార్యదర్శి గంగాదేవి సైదులు, జిల్లా కమిటీ సభ్యుడు రాగీర్ కిష్టయ్య, తడక మోహన్, శ్రీనివాస్, బోదాసు వెంకటేశం, పల్లె మధు కష్ణ రాగిర్ యాదయ్య, పల్లె శివ కుమార్ దొడ్డి శేఖర్, పొట్ట సాంబశివుడు, సత్తిరెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నూతన కమిటీ ఎన్నిక

మోత్కూరు : కాంగ్రెస్ మండల కమిటీని పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుడు పైళ్ల సోమిరెడ్డి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ గురువారం ప్రకటించారు. మండల ఉపాధ్యక్షులుగా బండ విజయ్‌రెడ్డి, పాముసుగుండ్ల రవి, ప్రధాన కార్యదర్శులుగా జినుకల కనకయ్య, బుషిపాక రమేష్, కార్యదర్శులుగా బత్తిని శేఖర్, కప్పె వెంకన్న, కోశాధికారిగా తీగల నర్సింహ రెడ్డి, సహాయ కోశాధికారిగా కొసన ఉప్పలయ్య, కార్యవర్గ సభ్యులుగా చిందాల ఎల్లయ్య, వల్లందాస్ వెంకన్న, మెరుగు నర్సిరెడ్డి, పసునూరి సత్తిరెడ్డిలను ఎన్నుకున్నారు.

కొనసాగుతున్న నిరసన దీక్ష

చౌటుప్పల్ రూరల్ : మండలంలోని పంతంగి గ్రామ పరిధిలోని నైలి పరిశ్రమ ఎదుట కార్మికులు చేపట్టిన నిరసన దీక్ష గురువారం కొనసాగింది. దీక్షకు పంతంగి మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మద్దతు ప్రకటించారు. కార్యక్రమంలో దూడల భిక్షం, సప్పిడి లింగారెడ్డి, సుర్వి రాజు, బోయ అంబేద్కర్, బోయ యాదయ్య, కాకి సుందరయ్య, చలమంద రాజు, లింగస్వామి పాల్గొన్నారు.

బెట్టింగ్ యాప్స్‌కు దూరంగా ఉండాలి

వలిగొండ : బెట్టింగ్‌లకు దూరంగా ఉండాలని ఎస్సై యుగంధర్ అన్నారు. భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్‌ల వర్ధంతికి సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లంకి మహేష్, మహేందర్, సాయిని యాదగిరి, పోలేపాక యాదయ్య, సాయికుమార్ పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

ఆలేరురూరల్ : జనగాం జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెట్టాలని గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు అంబాల నారాయణగౌడ్, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి బైరీ మహేందర్‌గౌడ్ డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు పట్టణ కేంద్రంలోని స్థానిక గౌడ సంఘం భవనంలో గౌడ సంఘం నాయకులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఈ నెల 21 తలపెట్టిన చలో జనగాం-ఒక్కరోజు దీక్ష పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు బీమగాని నర్సిహులు, దంతూరి వెంకటేష్, దూసరి సాగర్, నల్లమాసు కృష్ణ, వెంకటేష్, నర్సయ్య, క్రాంతి పాల్గొన్నారు.

పాఠశాలకు బీరువా బహూకరణ

యాదగిరిగుట్ట: పట్టణంలోని యాదగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2012–13 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడే నారాయణకు బీరువాను బహూకరించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చిత్తర్ల నరేష్, పాపట్ల క్రాంతి, బూడిద సాయికృష్ణ, గుడ్ల నాగరాజు, పూలేపాక వినయ్, బూడిద నవీన్, బుగ్గ శ్రీకాంత్, ఆదర్శ్, అర్జున్, నాగరాజు, పరమేష్, నవీన్, మల్లేష్ పాల్గొన్నారు.

కుట్టుమిషన్ల పంపిణీ

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని గౌస్‌కొండ గ్రామానికి చెందిన పలువురు మహిళలకు గురువారం హైదరాబాద్ యూత్ అసెంబ్లీ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు మిషన్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పక్కీరు లావణ్య దేవేందర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి సరిత, పాండురెడ్డి, తశ్వన్‌రెడ్డి, నోముల శ్రీనివాస్‌రెడ్డి, ధనుష్, అద్విత, అఖిల్, శివ సాత్విక, మన్మితరెడ్డి, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

హక్కుల కోసం పోరాడాలి

ఆత్మకూరు(ఎం): గౌడ కులస్తులు తమ హక్కుల కోసం పోరాడాలని గౌడ సంఘం జిల్లా అధ్యక్షుడు కప్పల రవికుమార్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన గౌడ కులస్తుల మండల స్థాయి సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖరరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహచారి పాల్గొన్నారు.

కార్మికవర్గ పోరాటాలను ఉధృతం చేయాలి

భువనగిరిటౌన్ : ప్రభుత్వాలు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ఉధృతమైన పోరాటాలు నిర్వహించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు భూపాల్ అన్నారు. గురువారం సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి తిరందాసు గోపి వర్ధంతిని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విధానాలు – కార్మిక వర్గంపై ప్రభావం అనే అంశంపై నిర్వహించిన సెమినార్‌లో పాల్గొని మాట్లాడారు. కార్మికోద్యమ నాయకుడిగా తిరందాసు గోపి అనేక పోరాటాలు నిర్వహించాడని గుర్తు చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ మాట్లాడుతూ తీరందాసు గోపి కార్మిక హక్కుల కోసం పనిచేశాడన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు సంగు నరేందర్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం , జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ పాషా , గొరిగే సోములు , జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం ఈశ్వర్ , సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యుడు పైళ్ల గణపతిరెడ్డి ,పొట్ట యాదమ్మ , బందెల భిక్షం ,బత్తుల దాసు , కసగోని లలిత , మొరిగాడి రమేష్ , గాడి శ్రీను,మంచాల మధు , పుప్పాల గణేష్ , పోతరాజ్ జహంగీర్ , నాయకులు సంతోష , పుష్ప , శ్రీధర్ , మీసాల రవి , అలివేలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న భూపాల్

ప్రజా సమస్యలపై సీపీఎం పోరుబాట



భూదాన్‌పోచంపల్లి : గుంతల రోడ్డుపై నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామంలో గురువారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అనంతరం గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని గ్రామ ప్రత్యేక అధికారి, డిప్యూటీ తహసీల్దార్ ఉపేందర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దడిపల్లి ప్రభాకర్, పిట్టల చంద్రయ్య, కొంపెల్లి గంగయ్య, వెండి యాదగిరి, కేశబోయిన శ్రీరాములు, అంజయ్య పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో గురువారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో గుంతలమయంగా మారిన రోడ్లను పరిశీలించారు. రోడ్డు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 26న పెద్దరావులపల్లి నుంచి పోచంపల్లికి చేపట్టనున్న సీపీఎం పాదయాత్రను జయప్రదం చేయాలని సీపీఎం మండల కార్యదర్శివర్గ సభ్యుడు మంచాల మధు కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి పత్తి భిక్షపతి, నర్సింహ, మల్లారెడ్డి, గంగారెడ్డి, రమేశ్, విక్రమ్, గాలయ్య, భరత్, బాలయ్య పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని వర్కట్‌పల్లిలో గురువారం సీపీఎం పోరుబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, గూడూరు బుచ్చిరెడ్డి, మెట్టు రవీందర్ రెడ్డి, ఆకుల మారయ్య, మాడుగుల వెంకటేశం , గోగు కిష్టయ్య, బద్దం చంద్రారెడ్డి,ఆకుల బొందమ్మ, బద్దం ప్రేమలత, గుర్రం రాములమ్మ,వీసాల శ్రీహరి, పల్లెర్ల శారద,ఏర్పుల అంజయ్య, మెట్టు సాయినాథ్ రెడ్డి, మహేష్ పాల్గొన్నారు.

కేటీఆర్‌కు ఘన స్వాగతం



చౌటుప్పల్ : కేటీఆర్‌కు స్వాగతం పలుకుతున్న మాజీ ఎమ్మెల్యే, నాయకులు

చౌటుప్పల్ : సూర్యాపేట జిల్లా పర్యటనకు వెళ్తున్న బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, సింగిల్‌విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్, మాజీ జెడ్పీటీసీ పెద్దిటి బుచ్చిరెడ్డి, నాయకులు బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, డిల్లీ మాధవరెడ్డి, ఊడుగు మల్లేష్, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, తాడూరి పరమేష్, బొమ్మిరెడ్డి వెంకట్‌రెడ్డి, గుండెబోయిన వెంకటేశం పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : సూర్యాపేట జిల్లా పర్యటకు వెళ్తున్న మాజీ మంత్రి కేటీఆర్‌కు గురువారం కొత్తగూడెం ఎక్స్‌రోడ్డు వద్ద బీఆర్‌ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, గొంగిడి సునీత మహేందర్‌రెడ్డి, బూడిద భిక్షమయ్య గౌడ్, రవీంద్రనాయక్, మాజీ జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకుడు చింతల వెంకటేశ్వర్‌రెడ్డిలు కేటీఆర్‌కు పుష్పగుచ్ఛాలు అందజేశారు. అదే సమయంలో హైదరాబాద్ నుంచి నల్ల గొండకు వెళ్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ మంత్రి కె. జానారెడ్డి వాహనాలు రాగానే వారిని చూసి బీఆర్‌ఎస్ కార్యకర్తలు కేటీఆర్ జిందాబాద్ అంటూ నినాదాలు చేశారు. స్వాగతం పలికిన వారిలో మాజీ ఎంపీపీలు మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి, ఎరుకలి సుధాకర్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీలు కోట పుష్పలత మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కందాడి భూపాల్‌రెడ్డి, రావుల శేఖర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, సీత వెంకటేశం, చిల్వేరు బాలనర్సింహ, మల్లేశ్ తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన

ఆలేరురూరల్ : సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఏసీపీ రమేస్ సూచించారు. గురువారం ఆలేరులోని మహిళ సమాఖ్య కేంద్రలో హ్యూమన్ ట్రాఫికింగ్‌పై మహిళలకు శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఏసీపీ ముఖ్య అతిథిగా విచ్చేసి సైబర్ నేరాలు, మహిళా చట్టాలు, మహిళల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు జరిగినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సీఐ కొండల్‌రావు, ఏపీఎం మీన, సీసీలు సరస్వతి, సభ్యులు బాలమణి, రాజమణి, మహిళలు, వీవోఏలు సునిత, శ్రీలత, రజిత, సఫియా తదితరులు పాల్గొన్నారు.


బడ్జెట్ కేటాయింపుల్లో దివ్యాంగులకు మొండిచేయి



బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న నాయకులు

భువనగిరిటౌన్ : బడ్జెట్ కేటాయింపుల్లో దివ్యాంగులకు ప్రభుత్వం మొండిచేయి చూపిందని వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సురుపంగ ప్రకాష్, వనం ఉపేందర్ అన్నారు. గురువారం పట్టణంలోని వినాయక చౌరస్తా వద్ద బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో వికలాంగుల అభివృద్ధి, సంక్షేమానికి నిధుల కేటాయింపులో నిర్లక్ష్యం వహిస్తోందన్నారు. ప్రభుత్వం బడ్జెట్‌ను సవరించి వికలాంగుల సంక్షేమనికి అధిక నిధులు కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి, నాయకులు కృష్ణ యాదవ్, ఇస్తారి, జగన్, అచ్చయ్య, సురపంగా ఓంకార్, యాదగిరి, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చేరండి



రామన్నపేట జూనియర్ కాలేజీ వద్ద విద్యార్థులకు కరపత్రాలు ఇస్తున్న డిగ్రీ కాలేజీ అధ్యాపకులు

రామన్నపేట: ఇంటర్ పూర్తయిన విద్యార్థులు రామన్నపేట ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో చేరాలంటూ అధ్యాపకులు గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కాలేజీ వద్ద ప్రచారం నిర్వహించారు. విద్యార్థులకు కరపత్రాలు అందజేసి తమ కళాశాలలోనే చేరాలని కోరారు. కాలేజీలో అందజేస్తున్న వృత్తి విద్యా కోర్సుల వివరాలు, నిర్వహిస్తున్న విజ్ఞాన సదస్సులు, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్, మౌలిక వసతుల గురించి వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి.కిషన్, డాక్టర్ పి.బ్రహ్మం, ఎన్‌సీసీ అధికారి డాక్టర్ రాచమల్ల శ్రీను, శ్రీనివాస్, అమర్ తదితరులు పాల్గొన్నారు.